## శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

అడ్మిన్  ఆఫీసు , ములుగు (వి &మం.), సిద్దిపేట్ జిల్లా – 502279, తెలంగాణ

# రాష్ట్ర రైతాంగనికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

05-02-2026 నుండి 11-02-2026

## ఈ వారం తీసుకోవాల్సిన జాగ్రత్తలు

**గత రెండు రోజుల వాతావరణం:**

గడిచిన రెండు రోజులలో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 28 నుండి 29 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 17 నుండి 18 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ:**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉండవచ్చు. పగటి ఉష్ణోగ్రతలు 29 నుండి 31 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 16 నుండి 19 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదు కావచ్చు.

**వాతావరణ ఆధారిత కూరగాయల సలహాలు:**

శీతాకాలంలో మొక్కలకు కనీసం 5 నుండి 6 గంటల ప్రత్యక్ష సూర్య రష్మి అవసరం. చలి ఎక్కువగా ఉండటం వల్ల సూక్ష్మదాతు లోపాలు ఏర్పడే అవకాశం ఉంది కాబట్టి సూక్ష్మధాతువైన ఫార్ములా - 4 (5 గ్రాములు) ఒక లీటర్ నీటిని కల్పి పిచికారి చేయాలి.

రాబోయే వేసవి కాలంలో చీడపీడలను తట్టుకునే హైబ్రిడ్ విత్తనాలు ఎంచుకోవాలి ఎత్తైన నారుమండ్లు 15 సెంటీమీటర్ల ఎత్తును మరియు8 నుంచి 10 సెంటీమీటర్ల వరుసకు వరుస దూరంలో వితుక్కోవాలి. విత్తిన బెడ్లను ఎండిన వరిగడ్డితో కప్పిపెట్టి ఎడల త్వరగా మొలకెత్తుతాయి.

## తెగులు & వ్యాధుల నిర్వహణ

* **పేను బంక పురుగులు** (టమోటా, బీన్స్, క్యాబేజీ, కాలీఫ్లవర్, కొలోకాసియా)

ఫిప్రోనిల్ 5% SC @ 2 ml/L లేదా ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 ml/L నీటిలో పిచికారీ చేయండి.

* **పండ్ల తొలుచు పురుగు**

ఫ్లూబెండియామైడ్ + థియాక్లోప్రిడ్ @ 0.5 ml/L లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ + ఫిప్రోనిల్ @ 1.2 ml/L పిచికారీ చేయండి.

* **నల్ల తామర పురుగు(మిరపకాయ, ఉల్లిపాయ)**

ఎకరానికి 20 నీలిరంగు స్టిక్కీ ట్రాప్‌లను ఏర్పాటు చేయండి.

బ్యూవేరియా బాసియానా @ 5 గ్రా/L లేదా స్పినెటోరామ్ @ 1.0 ml/L పిచికారీ చేయండి.

* తెల్లదోమ (టమోటా, బెండకాయ, వంకాయ)

ఎకరానికి 20 పసుపు రంగు స్టిక్కీ ట్రాప్‌లను ఏర్పాటు చేయండి.

ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ/లీ పిచికారీ చేయండి.

* సూది పురుగు(టమోటా)

స్పినోసాడ్ 45 SC @ 0.3 మి.లీ/లీ లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ 5 SG @ 0.4 గ్రా/లీ పిచికారీ చేయండి.

* ఆకు మచ్చలు (సెర్కోస్పోరా / ఆల్టర్నేరియా) (కూరగాయలు)

కార్బెండజిమ్ + మాంకోజెబ్ @ 2 గ్రా/లీ లేదా హెక్సాకోనజోల్ @ 1 మి.లీ/లీ పిచికారీ చేయండి.

* బూజు తెగులు (పొట్లకాయ, బెండకాయ, బఠానీలు)

అజోక్సిస్ట్రోబిన్ @ 1.5 గ్రా/లీ నీటిలో పిచికారీ చేయండి.

* తుప్పు తేగులు (బీన్స్)

హెక్సాకోనజోల్ 5 EC @ 1 మి.లీ/లీ లేదా టెబుకోనజోల్ 25 EC @ 1 మి.లీ/లీ పిచికారీ చేయండి.

* మొజాయిక్ వ్యాధి (పుచ్చకాయ & ఇతర పొట్లకాయలను వండేటప్పుడు)

ఇమిడాక్లోప్రిడ్ 17.8 SL @ 0.3 మి.లీ/లీ లేదా ఎసిటామిప్రిడ్ 20 SP @ 0.3 గ్రా/లీ లేదా డైమెథోయేట్ 30 EC @ 1 మి.లీ/లీ పిచికారీ చేయడం ద్వారా కీటకాల వాహకాలను నియంత్రించండి.

- మిర్చి- పూతదశలో మిర్చి పంటకు త్రిప్స్, మైట్స్ మరియు వైరస్ వ్యాప్తి ప్రమాదం ఎక్కువగా ఉండి పువ్వులు ఊడి పోవచ్చు. అందువల్ల రైతులు సాయంత్రం వేళల్లో స్పినెటోరామ్ 11.7% ఎస్‌సీ @ 0.5 మి.లీ/లీ లేదా స్పినోసాడ్ 45% ఎస్‌సీ @ 0.3 మి.లీ/లీ పిచికారీ చేయాలి; పువ్వుల నిలుపుదల మరియు మంచి కాయల ఏర్పాటుకు 13:0:45 @ 5 గ్రా/లీతో పాటు బోరిక్ ఆమ్లం @ 1 గ్రా/లీని విడిగా పిచికారీ చేయాలి. నేలలో తేమ సమంగా ఉండేలా చూసి, అధిక నత్రజని ఎరువులు నివారించి, వైరస్ లక్షణాలున్న మొక్కలను వెంటనే తొలగించాలి.

పండ్లు

- మామిడి- పూత పూర్తిగా విచ్చుకొని, నల్లపూత దశ లేదా గుండు సూది పరిమాణం వచ్చిన తరువాత నీరు అందించడం ప్రారంభించాలి, 4 లేదా 6 డ్రిప్పర్లను కాండానికి 1.5 మీ. దూరంలో ఉంచి రోజుకు 2 గంటల పాటు నీరు అందించాలి.10 సంవత్సరాల వయసు గల ప్రతి చెట్టుకు సిఫారసు చేసిన మోతాదులో 1/3 వంతు ఎరువులను వేయాలి (500 గ్రా యూరియా + 2000 గ్రా ఎస్ఎస్పి (SSP) + 500 గ్రా పొటాషియం). బూడిద తెగులును నియంత్రించడానికి హెక్సకొనజోల్ @ 1 మి.లీ/లీ. నీటికి కలిపి పిచికారీ చేయాలి. రసం పీల్చే పురుగులను నియంత్రించడానికి ల్యాంబ్డా సైహలోత్రిన్ @ 0.5 మి.లీ/లీ లేదా థయామిథాక్సామ్ @ 0.5 గ్రా/లీ. నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- జామ- టీ దోమ మరియు కాంకర్ యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను సేకరించి నాశనం చేయాలి మరియు తరువాత ల్యామ్డాసైహలోథ్రిన్ @ 0.5-1.0 మి.లీ/లీటరు + కార్బెండజిమ్ + మాంకోజెబ్ @ 2 గ్రా/లీ చొప్పున పిచికారీ చేయాలి.
- నిమ్మ మరియు బత్తాయి- నిమ్మ మరియు బత్తాయి లో కాయ పెరుగుదలను మెరుగుపరచడానికి సిట్రస్ స్పెషల్ @ 5 g/l నీటికి కలిపి పిచికారీ చేయాలి. నిమ్మలో సిట్రస్ క్యాంకర్/గజ్జి తెగులు గమనించినట్లయితే, తెగులు సోకిన కొమ్మలు మరియు ఆకులను తొలగించి నాశనం చేయాలి. కాపర్ ఆక్సీక్లోరైడ్ 50 WP @ 30 g + స్ట్రెప్టోసైక్లిన్ 1 g 10 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి. బత్తాయి లీఫ్ మైనర్ గమనించినట్లయితే, ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

- ద్రాక్ష - మీలీబగ్ నిర్వహణ: తోటలలో మీలీబగ్స్ దాడి మధ్యస్థంగా ఉండవచ్చు. అవసరమైతే, బుప్రోఫెజిన్ 25 SC @ 1.25 ml + మెటార్హిజియం అనిసోప్లియా @ 3 ml/లీటరు నీటికి కలిపి ప్రభావిత మొక్కలపై స్పాట్ అప్లికేషన్‌గా "ప్లాంట్ వాష్" చేయండి. బూజు తెగులు నియంత్రణ కోసం, సల్ఫర్ @ 2.0–2.5 గ్రా/లీ లేదా హెక్సాకోనజోల్ 5 EC @ 1.0 మి.లీ/లీ లేదా డైఫెనోకోనజోల్ 25 EC @ 0.5 మి.లీ/లీ పిచికారీ చేయండి. ఆంపిలోమైసెస్ క్విస్క్వాలిస్ @ 5 గ్రా/లీ మరియు బాసిల్లస్ సబ్టిలిస్ @ 2 గ్రా/లీ నీటిలో కలిపి బయోకంట్రోల్ అప్లికేషన్ కొనసాగించండి.

ఔషధ మరియు సుగంధమొక్కలు

పసుపు

- పసుపు ఆకులు పసుపు రంగుకు మారడం ఒకవైపుకు వాలిపోవడం, రోజు లక్షణాలను గమనించి కోత మొదలు పెట్టాలి.నేల పై భాగాలను పొలానికి దగ్గరగా కత్తిరించాలి. కోతకు 1 లేదా 2 రోజుల ముందు తేలిక పాటి నీటి పారుదల ఇవ్వాలి.

- పసుపును కోసిన తర్వాత పసుపు దుంపలకు అంటి ఉన్న మట్టిని తొలగించి శుభ్రపరచాలి. పంట కోత సమయంలో కొమ్ములకు ఏవిధమైన దెబ్బ తగలకుండా జాగ్రత్త పడాలి. శుభ్రపరచిన తల్లి, పిల్ల దుంపలను వేరు చేయాలి. వీటితోపాటు దుంప పుచ్చు/కుళ్ళు ఆశించిన దుంపలు, కొమ్ములు కూడా వేరుచేయాలి.

- తవ్విన 2-3 రోజుల్లో ఉడికించాలి. దీని వల్ల మంచి నాణ్యతతోపాటు రికవరీ అధికంగా ఉంటుంది. ఆలస్యంగా ఉడకబెట్టడం వల్ల రికవరీతో పాటు నాణ్యత తగ్గుతుంది. ఉడకబెట్టేటప్పుడు దుంపలను, కొమ్ములను వేరుగా ఉడకబెట్టాలి.

- ఉడక బెట్టిన పసుపును చదునైన, శుభ్రమైన నేల లేదా టార్పాలిన్షీట్లేదాసిమెంట్ప్లాట్ఫారంపై కుప్పగా పోయాలి. 24 గంటల తర్వాత 2, 3 అంగుళాల మందం ఉండేలా పరచాలి.

- ఎండిన పసుపు కొమ్ములు పైనున్నముడుతలు, పొలుసులు, చిన్నవేర్లువంటివి తొలగించి ఆకర్షణీయంగా మెరుగుపరిస్తే మార్కెట్లో మంచి ధర లభిస్తుంది.

- అలోవెరా : తెగుళ్లు మరియు రోగాలను గమనిస్తూ, కోతకు సిద్ధం కావాలి.
- అశ్వగంధ : ఎండబెట్టిన వేర్లను సరిగా నిల్వ చేయాలి; గ్రేడింగ్ మరియు ప్యాకింగ్ చేయాలి.
- కల్మేఘ్ (నేలవేము) : పంట కోత చేపట్టాలి.
- లెమన్గ్రాస్ : పంట కోత చేపట్టాలి.
- జెరానియం : కలములను నాటాలి (ట్రాన్స్ ప్లాంటింగ్చేయాలి).
- మింట్ : శాకీయవృద్ధిని ప్రోత్సహించాలి; తెగుళ్లు మరియు రోగాల నియంత్రణ చర్యలు తీసుకోవాలి.
- తులసి (బేసిల్) : తేలిక పాటి నీరందించాలి; అవసరమైతే తరుగుదల (thinning) చేయాలి; కలుపు నియంత్రణచేయాలి

- **ఆయిల్ పామ్:** ఫిబ్రవరి నెలలో ఉష్ణోగ్రతలు పెరగడం ప్రారంభమవుతుంది. ఎదిగిన ఆయిల్ పామ్ తోటల్లో ఒక్కో మొక్కకు రోజుకు 160–200 లీటర్ల నీరు డ్రిప్పిదాబేసిన్పద్ధతిలో అందించాలి. మొక్కల బేసిన్‌లో కలుపు ఎక్కువగా పెరగకుండా చూడాలి. అవసరమైతే గ్లూఫోసినేట్ అమోనియం లేదా పారా క్వాట్ ను 2.5 మి.లీ / లీటర్ నీటికి కలిపిబేసిన్ప్రాంతంలో మాత్రమే పిచికారీ చేయాలి. ఎదిగిన తోటల్లో ప్రతినెలా ఒక ఎకరాకు 5 కేజీల యూరియా, 3 కేజీల డి.ఏ.పి., 5 కేజీల మ్యూరేట్ ఆఫ్పొటాష్ను బిందు/తుంపర సేద్యంద్వారా అందిస్తూ ఫర్టిగేషన్ కొనసాగించాలి. తేమ నిలుపుదల కోసం అందుబాటులో ఉన్న సేంద్రియ అవశేషాలతో మొక్కపాదుల్లో మల్చింగ్‌ను బలోపేతం చేయాలి. లేత ఆయిల్ పామ్ తోటల్లో వేసవి కాలంలో వేడి మరియు గాలుల ప్రభావాన్ని తగ్గించేందుకు మొక్కచుట్టూ రెండు నుంచి నాలుగు వరుసలలో జనుము (*Crotalaria juncea*) ను నాటుకోవాలి. పురుగులు, తెగుళ్లు మరియు పోషక లోపాల కోసం మొక్కలను క్రమం తప్పకుండా పరిశీలించి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలి. పండిన గెలలను నిర్ణీత వ్యవధుల్లో కోయడం కొనసాగిస్తూ మొత్తం తోటలో శుభ్రత మరియు పరిశుభ్రతను పాటించాలి.

**పూలు**

- **బంతి-** బంతిలో ఆరోగ్యంగా ఎదిగిన నారును ప్రధాన పొలంలో 60 * 40 సెంటీ మీటర్ల దూరంలో నాటుకోవాలి. ప్రధాన పొలం తయారు చేసుకునే సమయంలో సేంద్రియ ఎరువులతో పాటు సిఫార్సు చేసిన ఎరువుల మోతాదు(RDF 36:36:30 kg/ac) ప్రకారం ముప్పావు శాతం భాస్వరం పావు శాతం చొప్పున నత్రజని మరియు పొటాషియం ఆఖరు దుక్కిలో వేయాలి.
- ***Jasminum auriculatum*** - సన్నజాజులలో కత్తిరింపులు అయిన తర్వాత తగిన మోతాదులో ఎరువులను వేయించి నీటి తడులను ఇవ్వాలి
- **గ్లాడియోలస్-** గ్లాడియోలెస్లో పూల బరువుకి మొక్క ఒరిగి పోకుండా మొక్క మొదళ్లలో మట్టిని ఎగదోసి మరియు కర్రతో ఊత మందించాలి. పూత దశలో సూక్ష్మధాతువుల పిచ్చికారి @4 ml/l చేయాలి.